# సంక్షోభం దిశగా వ్యవసాయ రంగం

- 6న నర్సంపేటలో నిరసన దీక్ష
- రైతులకు నష్టపరిహారం ఇవ్వకపోతే ఉద్యమం తీవ్రతరం
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఖానాపురం, ఏప్రిల్ 2: కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో వ్యవసాయ రంగం సంక్షేమం దిశగా దూసుకెళ్తగా కాంగ్రెస్ పాలనలో అనతికాలంలోనే సంక్షోభం దిశగా అడుగులు పడుతుడడం చాలా బాధాకరమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని బుధరావుపేటలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పెద్ది విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో రైతులు రెండు విధాలుగా అవస్థలు పడుతున్నారని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఉన్నప్పటికీ కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు సకాలంలో నీటిని విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సెల్ఫ్‌గోల్ అయ్యిందని చెప్పారు. సాగర్, శ్రీశైలం, కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల కింద గుర్తించిన ఆయకట్టుకు నీళ్లు ఇస్తామని ప్రకటన ప్రకటన చేసి, మార్చి 31న దేవాదుల ప్రాజెక్టును స్విచ్ఆఫ్ చేసిందన్నారు. దీంతో చెరువులు, కాలువల్లో నీళ్లు లేవన్నారు. రైతులు మళ్లీ బోర్లు, బావులపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. దీంతో పాటు తీవ్ర విద్యుత్ అంతరాయం ఏర్పడి వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయన్నారు. వరి, మక్కజొన్న పంటలకు బోనస్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతుబంధు ఇప్పటికీ పూర్తిచేయలేదన్నారు.

**70 శాతమే పంటల సాగు**

నర్సంపేట నియోజకవర్గంలో ప్రధాన సరస్సు పాకాల ఆయకట్టు కింద 70 శాతమే సాగవుతోందన్నారు. గత ఏడాది యాసంగిలో 100శాతం సాగును చేయగా, ఎకరం కూడా ఎండిపోకుండా రైతులు పండించారని తెలిపారు. ఈ ఏడాది పాకాల ఆయకట్టు రైతులను కాంగ్రెస్ నాయకులు అయోమయానికి గురిచేసి నార్లు పోసుకోకుండా చేశారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో ఒక్కసారైనా సమీక్ష నిర్వహించలేదన్నారు. డీబీఎం 38, 40, 48 కింద డివిజన్ పరిధిలోని నర్సంపేట, దుగ్గొండి, నల్లబెల్లి, చెన్నారావుపేట మండలాల్లో ఒక్క చెరువును కూడా నింపిన పాపాన పోలేదన్నారు. మాదన్నపేట చెరువులోకి గోదావరి జలాలను తీసుకురావడంలో విఫలమయ్యారని తెలిపారు. దీంతో డివిజన్ పరిధిలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల కష్టాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని, పంటలు వేసుకోలేకపోయిన, వేసుకుని పంటలు ఎండిపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రజల్లో ఎండగట్టి నష్టపరిహారం ఇప్పించేందుకు పోరాడాలని నిర్ణయించారని తెలిపారు. ఈనెల 6న నియోజకవర్గ కేంద్రాల్లో రైతులకు మద్దతుగా నిరసన దీక్ష చేపడుతున్నామన్నారు. అందుకు రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మౌలానా, లింగయ్య, ప్రవీణ్‌కుమార్, యాదగిరి, బాలు, సదర్‌లాల్, వెంకట్‌రెడ్డి, అశోక్, సుమన్, పూలు, నాగరాజు, మస్తాన్ పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవాలి

నర్సంపేట రూరల్, ఏప్రిల్ 2: స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ ఆఫీసర్ కొర్ర సారయ్య అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ నమోదు, ఓటుహక్కు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఐకేపీ ఏపీఎం కుంచిట్ల మహేందర్, ఏసీడీపీవో వింధ్య ఉన్నారు.

## 'కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి'

వర్ధన్నపేట, ఏప్రిల్ 2: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మాదిగ సామాజికవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో ఒక్క టికెట్ కూడా మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. మాదిగలంతా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని కోరారు.

## అథ్లెటిక్స్ పోటీలకు నరేశ్ ఎంపిక



ఖానాపురం, ఏప్రిల్ 2: మంగళవారిపేటకు చెందిన ఆదివాసీ యువకుడు కంగాల నరేశ్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యాడు. మే 3 నుంచి 7 వరకు శ్రీలంకలో జరుగనున్న పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. నరేశ్‌ను పీడీ నర్సయ్య అభినందించారు.

**IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIIVL JUDGE AT HANUMAKONDA**

E.P.No. 257 of 2017.

Between:-
Aitha Vinoda ...Decree Holder
And
Doddi Surya Prabhakar Rao ...Judgment Debtor

**NOTICE**

To
**J.Dr.)** Doddi Surya Prabhakar Rao, S/o. Appala Swami, Age: 71 years, Occu: Retd. Govt. Employee, R/o. H.No.2-7-605, Excise Colony, Hanumakonda.

Please take notice that the above E.P. vide E.P.No.257/2017 pending on the file of Hon'ble Principal Senior Civil Judge, Hanumakonda against you to execute Regd. Sale Deed and the same is posted for your appearance on 19-04-2024. You are hereby required to appear on 19-04-2024 before the Hon'ble Principal Senior Civil Judge, Hanumakonda at 10.30 AM for execution of below mentioned sale deed. If you fail to appear on 19-04-2024 the matter will be decided as per the documents presented before the Hon'ble Court.

// BY ORDER OF THE COURT //
**(P.V. VIDYADHAR RAJ)**
Advocate - Hanumakonda.

**SALE DEED**

THIS DEED OF SALE IS EXECUTED ON THIS DAY OF, 2024 BY:- **Sri. Brungi Srinivasulu,** Principal Senior Civil Judge, Hanumakonda on behalf of **Doddi Surya Prabhakar Rao**, S/o. Appala Swami, Age: 71 years, Occu: Retd. Employee, R/o. H.No.2-7-605, Excise Colony, Hanumakonda, (J.Dr. in E.P.No.257/2017 on the file Hon'ble Principal Senior Civil Judge, Hanumakonda).
(Hereinafter called as the VENDOR, which expression shall mean and include its office bearers, agents, successors-in-interest etc.,)

**IN FAVOUR OF**

**Aitha Vinoda,** W/o. Krishna Murthi, Age: 50 years, Occu: Housewife, R/o. H.No.1-1-769, Hunter Road, Subedari, Hanumakonda.
(Hereinafter called as the PURCHASER, which expression shall mean and include his heirs, legal representatives and successors-in-interest etc.,)

WHEREAS the vendor is the absolute owner and possessor of open plot to an extent of 350 sq. yards in Sy.No.298 situated at Waddepally Village, Hanumakonda and whereas the vendor in view of his financial requirements has offered to sell the said land @Rs.700/- (Rupees seven hundred only) per sq. yard totaling to Rs.2,45,000/- (Rupees two lakh forty five thousand only) and the purchase has agreed to purchase the said land for a total sale consideration of Rs.2,45,000/- (Rupees two lakh forty five thousand only) and the vendor has received the same from the purchaser towards entire sale consideration as per the agreement of sale executed in favour of the purchaser on 17-02-2001.

WHEREAS since the vendor failed to execute the Regd. Sale Deed in compliance with aforesaid decree, the purchaser filed E.P.No.257/2017 on the file of Hon'ble Principal Senior Civil Judge, Hanumakonda, seeking execution and registration of the regular sale deed in favour of the purchaser.

**NOW THIS DEED OF SALE WITNESSETH AS UNDER**

1)The total sale consideration of the schedule property Rs.2,45,000/- (Rupees two lakhs forty five thousand only) was already been paid by the purchaser. The vendor does hereby convey, grant, transfer and assign the property mentioned in the schedule annexed herewith and better delineated in the plan annexed hereto in favour of the purchaser with attendant rights of ownership.
2) The vendor assure the purchaser that the schedule mentioned property is free from all sorts of charges, encumbrances, claims, disputes, alienations, mortgages etc., and the vendor undertake to indemnify and keep indemnified the purchaser in the event of any litigation or for any loss sustained on account of any defect in their title in respect of possession or otherwise pertaining to the schedule mentioned property conveyed through this deed of sale.
3) The purchaser has inducted into the possession of the schedule mentioned property today by the vendor and hereinafter the purchase shall hold, enjoy and have the same as absolute owner.
4)All the easmentary rights of the vendor upon the annexed property stand transferred to the purchaser by virtue of this deed of sale.
5)The purchaser has every right to mutate his name as owner of the schedule property in the revenue records or any other Government records as owner of the schedule mentioned property.
6)The purchaser has every right to mutate his name as of the schedule property in the revenue records or any other Government records as owner of the schedule mentioned property.

**SCHEDULE OF THE PROPERTY**

Open plot to an extent of 350 sq. yards in Sy.No.298 situated at Waddepally Village, Hanumakonda Mandal & District, within the following boundaries:- East : Plot of Ramu Bhadraiah, West : Plots of Thallapalli Jeevaiah and others, North: 33 feet Road, South: Plot of Thallapalli Jeevaiah and others.

DECLARATION

The vendor hereby declares that there are no mango trees or granites, fish ponds and well etc., in the schedule mentioned property.
The schedule property is not mortgaged to the Government or its agencies.
The parties have enclosed a Photo Form and engrossed left thumb impression and affixed passport photographs of the parties as per the Section 32-A of the Indian Registration Act, 1908.
The parties have enclosed their respective Xerox copies of their ID proof. The identified witnesses enclosed their respective Xerox copies of their ID proof and photographs and affixed passport photographs of the parties as per Section 32-A of the Indian Registration Act, 1908.
The deficit stamp duty Rs. /-, registration fee Rs. /-, user charges Rs. /-, total amount of Rs. /- is paid through a bank challan dt: -2024 vide receipt No. of State Bank of India, Branch.
IN WITNESS WHEREOF THE VENDOR AND VENDEE HAVE SCRIBED THEIR SIGNATURES TO THESE PRESENTS WITH THEIR FREE WILL AND IN FULL CONSENT ON THE ABOVE DATE, MONTH AND YEAR AT HANUMAKONDA.
Given under my hand and the seal of this Court on this day of , 2024.

**PRINCIPAL SENIOR CIVIL JUDGE, HANUMAKONDA.**

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

## 'క్రూ కంట్రోల్ కోసం ఆమరణ దీక్ష చేస్తా'

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 2: కాజీపేట జంక్షన్‌లోని కోచ్ ఫ్యాక్టరీ, క్రూ కంట్రోల్ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ. 260 కోట్లతో నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. నయీంనగర్ నాలాను మూడు నెలలు, రెండు నెలల్లో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేస్తామన్నారు. నయీం కేసులో ఇక్కడి నాయకులు ఉన్నారని, ఆధారాలతో సహా అందరినీ బయటకు తీస్తామన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు పోతుల శ్రీమన్నారాయణ, తోట వెంకటేశ్వర్లు, మామిండ్ల రాజుయాదవ్, జక్కుల రవీందర్‌యాదవ్, బత్తిని శ్రీనివాస్‌రావు, నాయిని లక్ష్మారెడ్డి, బొమ్మతి విక్రమ్, కార్తీక్ పాల్గొన్నారు.



పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వినయ్‌భాస్కర్

## ధీరత్వానికి ప్రతీక సర్వాయి పాపన్న: దాస్యం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 2: తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ప్రతీక అని బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. పాపన్న వర్ధంతి సందర్భంగా బాలసముద్రం పార్టీ ఆఫీసులో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి ఆయన పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, కుడా మాజీ చైర్మన్లు సుందర్ రాజ్‌యాదవ్, మర్రి యాదవరెడ్డి, లలితాయాదవ్, బీఆర్‌ఎస్ పశ్చిమ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, జిల్లా మైనార్టీ నాయకుడు నయీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల్లో నగదు పట్టివేత

శాయంపేట/కమలాపూర్, ఏప్రిల్ 2 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సరైన ఆధారాలు లే కుండా తరలిస్తున్న రూ. 6.40 లక్షల నగదును శాయంపేట మండలంలోని కొత్తగట్టు సింగారం వద్ద హైవేపై పోలీసులు పట్టుకున్నారు. ములుగు జిల్లా కర్కపల్లికి చెందిన ఇటుకూరి వెంకన్న వాహనాన్ని తనిఖీ చేయగా రూ. 3.90 లక్షలు, మరో వాహనంలో చిట్యాల మండలం జూకల్‌కు చెందిన తాట రాజబాబు దగ్గర లభించిన రూ. 2.50 లక్షలను భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారులకు అందజేసినట్లు ఎస్సై ప్రమోద్ తెలిపారు. అదేవిధంగా కమలాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రూ. 88 వేలు పట్టుకుని సీజ్ చేసినట్లు సీఐ హరికృష్ణ తెలిపారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు చెందిన ఎర్రం మమత భర్త సంపత్‌తో కలిసి బైక్‌పై పరకాలకు డబ్బులు తీసుకెళ్తుండగా పట్టుకుని సీజ్ చేసి కరీంనగర్ నోడల్ అధికారికి అప్పజెప్పినట్లు వెల్లడించారు.

## 'కాంగ్రెస్ అభ్యర్థి కావ్యను ఓడిస్తాం'

కరీమాబాద్,: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను ఓడిస్తామని మాదిగ హక్కుల దండోరా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గనిపాక ప్రదీప్ మాదిగ అన్నారు. ఖిలావరంగల్ మండలంలో మంగళవారం మాదిగ హక్కుల దండోరా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాదిగలను మోసం చేసిందన్నారు. అందుకోసం కాంగ్రెస్ అభ్యర్థి కావ్యను ఓడించాలన్నారు.

## వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను : కడియం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 2: ఇకపై వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయనని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం హనుమకొండలో ఆయన నివాసంలో కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యతో కలిసి మాట్లాడారు. పదేళ్లలో దేశంలో దళితులపై దాడులు పెరిగాయన్నారు. దళిత, ముస్లింలను ఊచకోత కోశారని, ఇన్ని జరిగినా దేశ ప్రధానిలో చలనం లేదని, కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేస్తోందని ఆరోపించారు. రాజయ్య రెండు నెలలుగా కాంగ్రెస్ చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోలేదని, ఇంటికి వచ్చి తనను కాంగ్రెస్ నేతలు ఆహ్వానించినట్లు చెప్పారు.

## బ్రహ్మోత్సవాలు ప్రారంభం



అభిషేకం చేస్తున్న అర్చకుడు

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 2: మట్టెవాడలోని వేణుగోపాల స్వామి ఆలయంలో బ్రహోత్సవాలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం 25 కలశాలతో స్వామివారికి అభిషేకం చేశారు. సాయంత్రం డాక్టర్ సోమా శ్రీధర్, డాక్టర్ నాగబండి దినేశ్ జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో శ్రీమాన్ తయ్యాల రాఘవాచార్యులు, ఆరుట్ల రామాచార్యులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు యిరుకుల్ల రమేశ్, మాజీ కార్పొరేటర్ నవీన్‌కుమార్, పబ్బ విశ్వప్రసాద్, రజినీకాంత్, వెంకటకృష్ణ, నాగేశ్వర్‌రావు, పనేశ్, నాగరాజు, శ్రీనివాస్, రాజన్న, రాజేశ్వర్‌రావు, కిశోర్, రాజేశ్ పాల్గొన్నారు.

# కేయూలో ఎమ్మెల్యే కడియం దిష్టిబొమ్మ దహనం



హనుమకొండ చౌరస్తా: కడియం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నేతలు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 2: కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద అంబేద్కర్ విద్యార్థి సమాఖ్య, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీఎస్‌ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద నరేశ్, బీఎస్‌ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్ మాట్లాడారు. కడియం శ్రీహరి దళిత నాయకత్వాన్ని అణచివేస్తూ వారి త్యాగాల పునాదుల మీద వివిధ పార్టీల నుంచి టికెట్ తెచ్చుకుంటూ గెలుస్తూ పదవులు అనుభవిస్తూ అవకాశవాద రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు మచ్చ పవన్‌కల్యాణ్, కుమ్మరి శ్రీనాథ్, జూపాక చరణ్, ఎల్తూరి సాయికుమార్, ఓదెల అరిస్టాటిల్, జీవన్, వివేక్ పాల్గొన్నారు.

# బీజేపీకి ఆదరణ లేదు : మంత్రి కొండా సురేఖ



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సురేఖ

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 2: వరంగల్‌లో బీజేపీకి ఆదరణ లేదని మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం హనుమకొండలోని కాంగ్రెస్ ఆఫీస్‌లో ఆమె మాట్లాడారు. ఈ నెల 6న హైదరాబాద్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కట్టుబడి నెరవేరుస్తామన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజాసమస్యల పరిష్కారానికి, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు.

# పారిశుధ్య అంశాలపై సమగ్ర పరిజ్ఞానం ఉండాలి

**గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, ఏప్రిల్ 2: పారిశుధ్య అంశాలపై శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు సమగ్ర పరిజ్ఞానం ఉండాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో వారితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. వారం రోజుల్లో అన్ని ప్రాంతాల డ్రైనేజీలను శుభ్రం చేసేలా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. కార్మికుల హాజరుపై పర్యవేక్షణ ఉండాలన్నారు. అనంతరం వడదెబ్బ నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన పోస్టర్‌ను వరంగల్ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణతో కలిసి ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, శానిటరీ సూపర్‌వైజర్లు సాంబయ్య, నరేందర్, భాస్కర్, అధికారులు పాల్గొన్నారు.

**'నిబంధనలు పాటిస్తేనే అనుమతులు'**

లే అవుట్లలో నిబంధనలు పాటిస్తేనే భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తామని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అన్నారు. పలు లే అవుట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లే అవుట్ నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. శివనగర్ పల్లవి ఆస్పత్రి ప్రాంతాన్ని సందర్శించిన కమిషనర్‌కు స్థానికులు సమస్యలను ఏకరువు పెట్టారు. వాటిని విన్న కమిషనర్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, బుధవారం గ్రేటర్‌లోని 66 డివిజన్లలో ఫాగింగ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే తెలిపారు.

**ఓటుహక్కు ప్రాధాన్యంపై చైతన్యపర్చాలి**

ఓటుహక్కు ప్రాధాన్యంపై ప్రజలను చైతన్యపర్చాలని బల్దియా అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్ అన్నారు. కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో స్వీప్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటుహక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ నోడల్ అధికారి కోలా రాజేశ్ కుమార్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, కార్యదర్శి విజయలక్ష్మి, ఈఈలు బీఎల్ శ్రీనివాసరావు, రాజయ్య, శ్రీనివాస్, టీఎంసీ రమేశ్, డీఈలు, సీవోలు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

**హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్**



పరకాల : వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

పరకాల/హనుమకొండ చౌరస్తా, మార్చి 2: ఎన్నికల అధికారులు, సిబ్బంది విధులను సమర్థవంతంగా నిర్వర్తించాని హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. పరకాలలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పీవో, ఏపీవోలకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ నిర్వహణకు సంబంధించిన పలు సూచనలు చేశారు. అనంతరం పట్టణంలోని సీహెచ్‌సీని, ఉర్దూ మీడియం పాఠశాల, పోలింగ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్థానిక రెవెన్యూ డివిజన్‌లో తాగునీటి ఎద్దడి నివా రణపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ నర్సింహ, ఎంపీడీవో ఆంజనేయులు, ఎంఈవో రమాదేవి, సీఐ రవిరాజు పాల్గొన్నారు. అలాగే, హనుమకొండ కలెక్టరేట్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లేఅవుట్ అనుమతుల కోసం కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్లు రాధికాగుప్తా, వెంకట్‌రెడ్డి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# ఆటిజంపై తల్లిదండ్రుల్లో అవగాహన అవసరం



చిన్నారితో కేక్ కట్ చేయిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ శేషుమాధవ్

వరంగల్ చౌరస్తా, ఏప్రిల్ 2: చిన్నారుల మానసిక, శారీరక ఎదుగుదలలో ఇబ్బందులు కలిగించే ఆటిజమ్‌పై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని వరంగల్ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ అన్నారు. అంతర్జాతీయ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎంజీఎం డైక్ సెంటర్‌లో వరంగల్ అకాడమి ఆఫ్ పీడియా ట్రిక్స్, ఎంజీఎం పీడియాట్రిక్స్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై ఆటిజంతో బాధపడుతున్న చిన్నారులు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ గోపాల్‌రావు, డాక్టర్ ప్రకాశ్, డాక్టర్ శేషుమాధవ్, డాక్టర్ వాసుదేవ్, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ నవీన్‌కుమార్, డాక్టర్ ప్రశాంత్, సైకాజిస్టు డాక్టర్ వనజ, ఆడియాలజిస్ట్ రమేశ్ పాల్గొన్నారు.

## సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్ ప్రారంభం



పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న సీపీ

సుబేదారి, ఏప్రిల్ 2: వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం సీపీ అంబర్ కిశోర్‌ఝా ప్రారంభించారు. రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టడానికి రాష్ట్ర పోలీసు శాఖ- తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో వరంగల్‌లో పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. సైబర్ మోసాలకు గురైతే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని సీపీ సూచించారు. కార్యక్రమంలో డీసీపీలు రవీందర్, బారి, ట్రైనీ ఐపీఎస్‌లు అంకిత్, శుభనాగ్, సైబర్ క్రైం ఏసీపీ విజయకుమార్, ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

## కేఎంసీలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

వరంగల్ చౌరస్తా, ఏప్రిల్ 2: కాకతీయ మెడికల్ కళాశాలలో వైద్య విద్యాబోధకులను కాంట్రాక్టు పద్ధతిలో నియమకానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ దివ్వెల మోహన్‌దాస్ తెలిపారు. 52 పోస్టులు భర్తీ చేయనుండగా, ప్రొఫెసర్ పోస్టులు 7, అసోసియేట్ ప్రొఫెసర్లు 18, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 23, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు 22 పోస్టులు ఉన్నట్లు వివరించారు. అనుభవం కలిగిన వారు www.kmc.wgl.com వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ నెల 6న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న ఇంటర్వ్యూకు ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని సూచించారు.

## పనులను పరిశీలించిన జడ్పీ సీఈవో

నర్సంపేట రూరల్, ఏప్రిల్ 2: ఏనుగల్లుతండాలో అభివృద్ధి పనులను మంగళవారం జడ్పీ సీఈవో రాంరెడ్డి పరిశీలించారు. జడ్పీ నిధులతో చేపట్టిన సైడ్‌కాల్వలు, డ్రైనేజీలు, సాగునీటి కాల్వలు తదితర పనులను ఆయన పరిశీలించారు. అనంతరం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో సునీల్‌కుమార్‌రాజ్ ఉన్నారు.

## పంట కాల్వలకు మరమ్మతులు చేయాలి



పంట కాల్వలో పెరిగిన గడ్డి

చెన్నారావుపేట, ఏప్రిల్ 2: ఉపాధిహామీ పథకంలో పంట కాల్వలను మరమ్మతులు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మండలకేంద్రంలో మంగళవారం పలువురు మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో ఏటా గ్రామంలోని కోపాకుల చెరువులో పూడికతీత పనులు చేస్తున్నారని, దీంతో గ్రామస్తులు, రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. చెరువు కింది పంట కాల్వలకు మరమ్మతులు చేస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.

## లేఅవుట్ హద్దురాళ్ల తొలగింపు

పరకాల, ఏప్రిల్ 2: పట్టణంలో అక్రమంగా ఏర్పాటు చేసిన లేఅవుట్ హద్దురాళ్లను అధికారులు మంళవారం తొలగించారు. హనుమకొండ రోడ్డులో ఎల్ఐసీ భవనం ఎదురుగా ఖాళీ స్థలంలో లే అవుట్‌ను టౌన్ ప్లానింగ్ అధికారి రాజు ఆధ్వర్యంలో పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతో హద్దురాళ్లను తొలగించారు.

## చలివేంద్రం ఏర్పాటు హర్షణీయం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఎండీ

హనుమకొండ సబర్బన్, ఏప్రిల్ 2: హనుమకొండ నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ కార్యాలయం ఎదుట చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హరణీయమని సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 'పెండింగ్ బిల్లులు చెల్లించాలి'

వరంగల్, ఏప్రిల్2: పెండింగ్ బిల్లులపై అడిగితే పైస్థాయి నుంచి పైరవీలు చేయించుకోండని జూనియర్ అకౌంటెంట్ అధికారి చెప్పడంపై కాంట్రాక్టర్లు మండిపడుతున్నారు. మంగళవారం కాంట్రాక్టర్లు బల్దియా ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. జూనియర్ అకౌంటెంట్ అధి కారి పైరవీ ఉన్న ఫైళ్లకు మాత్రమే బిల్లులు ఇవ్వడానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నాలో కాంట్రాక్టర్లు అదీల్ అహ్మద్, కర్రు రమేశ్, ప్రశాంత్, నరేశ్, యాదవరెడ్డి పాల్గొన్నారు.

## 'లైబ్రరీలో మౌలిక వసతులు కల్పించాలి'

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 2: కాకతీయ యూనివర్సిటీలోని లైబ్రరీలో వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ, గిరిజన విద్యార్థి సంఘం, ఏబీఎస్ఎఫ్, బీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం కేయూ లైబ్రరీ నుంచి భారీ ర్యాలీ నిర్వహించి బీసీ బిల్డింగ్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పీ మల్లారెడ్డికి వినతిపత్రం అందజేశారు.

## డాక్టర్‌పై అడిషనల్ కలెక్టర్ ఆగ్రహం

కమలాపూర్, ఏప్రిల్ 2: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగరాజుపై అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కమలాపూర్ సీహెచ్‌సీ, పీహెచ్‌సీలను ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో కలిసి తనిఖీ చేశారు. ఆసుపత్రుల్లో ఎమర్జెన్సీ వార్డు, ఈసీజీ, ల్యాబ్, ఎన్‌సీడీ, ఓపీ, ఐపీ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపీ రికార్డులు పరిశీలించారు. ఆస్పత్రిలో ఓపీ చూడకపోవడం, గర్భిణులు వైద్య పరీక్షలు చేయకుండానే జీఎంహెచ్‌కు పంపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్ నాగరాజుకు మెమో ఇవ్వాలని జిల్లా వైద్యాధికారికి ఫోన్‌లో ఆదేశించారు.

## 'లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు'

గిర్మాజీపేట, ఏప్రిల్ 2: ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, సీ సెక్షన్ ఆపరేషన్లు చేసినా వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు హెచ్చరించారు. మంగళవారం ఆయన రంగశాయిపేటలోని మాధవ హాస్పిటల్, అండర్ బ్రిడ్జి వద్ద వీబీ, ఖిలావరంగల్ ఎక్స్‌రోడ్ వద్ద సన్‌షైన్ దవాఖానల్లో తనిఖీ చేసి, పలు రికార్డులు, ల్యాబ్‌లను పరిశీలించారు.



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ కుమారస్వామి

## 'సంరక్ష' ఆధ్వర్యంలో మధుమేహ శిబిరం

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 2: వరంగల్‌లోని సంరక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో పోచమ్మమైదాన్‌లోని వాసవీ కాలనీలో మంగళవారం ఉచిత మధుమేహ వైద్య శిబిరం నిర్వహించారు. కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి మాట్లాడుతూ షుగర్ వ్యాధిపై అందరూ అప్రమత్తంగా ఉండలని కోరారు. హాస్పిటల్ వైస్ చైర్మన్ డాక్టర్ కాసర్ల తిరుపతి, డాక్టర్ అజిత్ మహ్మద్, సిబ్బంది రవి, కిరణ్, శ్రీదేవి, మహేశ్, రమేశ్, సుమలత, సారిక, రమాదేవి, రజిత పాల్గొన్నారు.